# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.05.01.2018.**

## <u>అమరావతి మరాథన్ పరుగు సందర్భంగా నగరంలో ట్రాఫిక్ మళ్ళింపులు</u>

నగరంలో ది.07.01.2018న (ఆదివారం నాడు) జరుగనున్న అమరావతి మారథాన్ పరుగును పురస్కరించుకుని, ఈ యొక్క పరుగులో పాల్గొను ఔత్సాహికులకు, క్రీడాకారులకు మరియు ఈ మారథాన్ పరుగు నిర్వహించే మార్గంలో ప్రయాణించే వాహనదారులకు, నగర ప్రజలకు ఏ విధమైన ఇబ్బంది లేకుండా ఈ క్రింది విధంగా ట్రాఫిక్‌ను మళ్ళించడం జరుగుతుంది.

ది.07.01.2018న బందర్‌రోడ్డుపై వెటర్నరీ జంక్షన్ నుండి-డిసిపి బంగ్లా-రాఘవయ్య పార్క్-ఆర్.టి.సి. వై జంక్షన్- పోలీస్ కంట్రోల్ రూమ్-ఫ్లైఓవర్-కార్పస్ వంతెన-సీతమ్మవారి పాదాలు-ప్రకాశం బ్యారేజీ వరకు రోడ్డుకు ఇరువైపుల ఉదయం 4 గంటల నుండి 10 గంటల వరకు ఎటువంటి ట్రాఫిక్‌ను అనుమతించబడదు.

1) <u>**బెంజ్‌సర్కిల్ నుండి ఒన్‌టౌన్ వైపు వెళ్ళవలసిన వాహనదారులు:**</u> బెంజ్‌సర్కిల్-నిర్మలా కాన్వెంట్ జంక్షన్-పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డు-శిఖామణి సెంటర్-రెడ్‌సర్కిల్-సివిల్ కోర్టులు-రాజగోపాలాచారి వీధి-చల్లపల్లి బంగ్లా-రైల్వేస్టేషన్-ప్రకాశం బొమ్మ-లోబ్రిడ్జి-గద్దబొమ్మ-కాళేశ్వరరావు మార్కెట్.

2) <u>**ఒన్‌టౌన్ నుండి బెంజ్‌సర్కిల్ వైపునకు వెళ్ళవలసిన వాహనదారులు :**</u> లోబ్రిడ్జి-ప్రకాశం బొమ్మ-పాత ప్రభుత్వ హాస్పటల్-ఏలూరు లాకులు-అలంకర్ సెంటర్-లెనిన్ సెంటర్-ఏలూరు రోడ్డు-చుట్టుగుంట-నైస్‌బార్ జంక్షన్-మధు గార్డెన్స్-సిద్ధార్ధ కళాశాల జంక్షన్-మథర్ థెరీసా జంక్షన్-పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డు-నిర్మలా కాన్వెంట్ జంక్షన్.

3) <u>**బస్‌స్టాండ్ నుండి బెంజ్ సర్కిల్ వైపు నుండి & బెంజ్ సర్కిల్ నుండి బస్‌స్టాండ్ వైపుకు గానీ వెళ్ళదలచిన వాహనదారులు :**</u> బెంజ్‌సర్కిల్-స్క్రూ బ్రిడ్జి-నేషనల్ హైవే-కృష్ణలంక పోలీస్‌స్టేషన్-బస్‌స్టాండ్ మరియు అదే విధంగా వెనుకకు వెళ్ళవలెను.

4) <u>**బస్‌స్టాండ్ నుండి, కృష్ణలంక ప్రాంతం నుండి మరియు రాణీగారితోట ప్రాంతం నుండి ఏలూరు రోడ్డుకు వెళ్ళవలసిన వాహనదారులు :**</u> బెంజ్‌సర్కిల్-నిర్మలా కాన్వెంట్ జంక్షన్ నండి పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డు మీదుగా ఏలూరు రోడ్డు చేరుకోవాలి.

5) వెటర్నరీ జంక్షన్ వద్ద వాహనాలను, నేతాజీ బ్రిడ్జి వైపునుండి వాటర్ ట్యాంక్ రోడ్డులో శిఖామణీ సెంటర్ వైపు అనుమతించబడును.

<u>**పార్కింగ్ ప్రదేశాలు :**</u>

1) స్వరాజ్య మైదానం (పి.డబ్ల్యూ.డి గ్రౌండు) మరియు
2) బిషప్ అజరయ్య హైస్కూల్

పై రెండు ప్రదేశాల్లో మరాథన్ పరుగులో పాల్గొనేందుకు వచ్చే క్రీడాకారులు మరియు సాధారణ ప్రజానీకం వారి వాహనాలను పార్కింగ్ చేసుకొనగలరు.

3) <u>**పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ :**</u> వి.ఐ.పి. వాహనాలు మాత్రమే పార్కింగ్ అనుమతించబడతాయి. పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌కు వెళ్ళే వాహనాలు ఉదయం 5 గంటల లోపు వేదిక వద్దకు చేరుకున్నట్లైతే వెటర్నరీ జంక్షన్ వద్ద నుండి పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌కు అనుమతించబడతాయి. తరువాత వచ్చిన వాహనాలను వాటర్ ట్యాంక్ రోడ్డు మీదుగా శిఖామణి సెంటర్ నుండి రెడ్ సర్కిల్, ఆర్.టి.ఏ. జంక్షన్ మీదుగా పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లోకి అనుమతించబడతాయి.

4) <u>**నందిగామ మరియు జగ్గయ్యపేట వైపునకు వెళ్ళే ఆర్.టి.సి. బస్సులను :**</u>
నందిగామ మరియు జగయ్యపేటకు వెళ్ళే ఆర్.టి.సి. బస్ సర్వీసులన్నీ ఉదయం 4 గంటల నుండి 10 గంటల వరకు ఆర్.టి.సి. బస్‌స్టాండ్ నుండి, కాళేశ్వరరావు మార్కెట్ నుండి నడుపడబతాయి. ఈ విషయాన్ని గమనించగలరు.

గుంటూరు వైపు నుండి మరాథన్ రన్‌లో పాల్గొనేందుకు వచ్చే వారు వారధి మీదుగా రావలసిందిగా తెలియజేస్తున్నాము.

ఈ సందర్భంగా నగర ప్రజలందరూ పై ట్రాఫిక్ మళ్ళింపులను గమనించి సహకరించగలరని కోరుతున్నాము.

-- xx --